


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

సోమవారం 22 సెప్టెంబర్ 2025 పేజీలు 04




## అత్యవసర పరిస్థితులలో

### రక్తదానంతో ప్రాణాలను కాపాడవచ్చు

**- జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

అత్యవసర పరిస్థితులలో రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చు అని జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల పద్మనాయక కళ్యాణ మండపంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో సొసైటీ జిల్లా ఛైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా గర్భిణులకు ప్రసవ సమయంలో,రోడ్డు ప్రమాదాలకు గురైన వారికి అత్యవసర పరిస్థితులలో, సికిల్ సెల్ తల సేమియా వ్యాధిగ్రస్తుల ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు.ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చని, శరీరంలో నూతన రక్తం పెంపొంది ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. సికిల్ సెల్ తల సేమియా బాధితులకు రక్తం అవసరం ఎప్పటికీ ఉంటుందని, యువత రక్తదాన శిబిరాలలో స్వచ్ఛందంగా పాల్గొని ప్రజల ప్రాణ రక్షణలో భాగస్వాములు కావాలని తెలిపారు. పోలీస్, ఇతర శాఖల వారీగా స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో రక్తదాన శిబిరాలు నిర్వహించి యూనిట్లను సేకరించి ప్రజల ప్రాణ రక్షణలో వినియోగించడం జరుగుతుందని తెలిపారు. మెగా రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్త దానం చేయడం అభినందనీయమని తెలిపారు. అనంతరం రక్తదాతలకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ భూమి కుంభకోణం బట్టబయలు

### మావల పోలీస్ సక్సెస్‌ఫుల్ ఆపరేషన్

**- మెసేజ్ యువర్ ఎస్పీ కార్యక్రమం ద్వారా బాధితుల ఫిర్యాదుతో ఈ కుంభకోణం బట్టబయలు అయింది.**

**మావల, సెప్టెంబర్,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ పట్టణంలో కోట్ల విలువైన 7 ప్లాట్లను నకిలీ పత్రాలతో డబుల్ రిజిస్ట్రేషన్ చేసి ఆక్రమించిన ముఠాను మావల పోలీసులు బట్టబయలు చేశారు. వెంకటరమణ ,ఉష్క మల్ల రఘుపతి ,బెజ్జవార్ సంజీవ్‌కుమార్‌లను ఆరెస్టుచేసారు. "పరారీలో దుప్పలపూడి అశోక్ సబ్ రిజిస్ట్రార్.బాధితుడు మిల్లింద్ కొర్తల్‌వార్ ఫిర్యాదుతో కేసు వెలుగులోకి వచ్చింది.నిందితులు ఒరిజినల్ సేల్ డీడ్స్ ఉన్నా పట్టించుకోకుండా నకిలీ పత్రాలు సృష్టించారు.సబ్ రిజిస్ట్రార్ అశోక్‌కు రూ.7 లక్షల లంచం ఇచ్చి అదే ప్లాట్లను మళ్లీ రిజిస్ట్రేషన్ చేశారు.సుమారు రూ.2 కోట్ల విలువైన భూమి ఆక్రమణ.మావల సీఐ కర్ర స్వామి దర్యాప్తులో భాగంగా ముగ్గురు నిందితులు అరెస్ట్. పరారీలో ఉన్న సబ్ రిజిస్ట్రార్‌పై కూడా కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లిలో

### ఇందిరమ్మ ఇండ్ల ఊసే లేదు

◆ బెల్లంపల్లి పట్టణ ప్రజలను పట్టించుకోని ఎమ్మెల్యే గడ్డం వినోద్

◆ అన్ని మండలాల్లో ఇందిరమ్మ ఇండ్లు కేటాయించినట్లు బెల్లంపల్లి పట్టణంలోని అన్ని వార్డులలో ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

◆ఎంసిపిఐయు పార్టీ నాయకుల డిమాండ్

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని ఎంసీపీఐయు పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గంలోని 6 మండలాల్లో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి బెల్లంపల్లి పట్టణంలో మాత్రం ఇందిరమ్మ ఇండ్లను కేటాయించక పోవడం అనేది చాలా బాధాకరం. బెల్లంపల్లి నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజలు ఓట్లు వేస్తేనే గెలిచారా అని మేము ప్రశ్నిస్తున్నాం. బెల్లంపల్లి పట్టణంలో ప్రజా పాలన కార్యక్రమం అని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి బెల్లంపల్లి పట్టణ ప్రజలకు ఆశ చూపారే తప్ప ఇంతవరకు ఇందిరమ్మ ఇండ్ల మాటే కరువైందని, ఎంతోమంది నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్ల కోసం కండ్లలో వత్తులు వేసుకొని ఎదురు చూస్తున్నారని, వెంటనే బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పందించి బెల్లంపల్లి పట్టణంలోని 34 వార్డులలో వున్న ప్రజలకు పార్టీలకు అతీతంగా అర్హులైన నిరుపేదలకు వెంటనే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, బెల్లంపల్లి మండల కార్యదర్శి ఆరేపల్లి సతీష్, తోగరి రాహులు తదితరులు పాల్గొన్నారు.



### నేడు ముగ్గురు అమ్మవార్ల రాక

## పల్లెల్లో పండగ

**- దుర్గాదేవి శారదాదేవి బతుకమ్మ వేడుకలకు సిద్ధమైన భక్తులు - తొమ్మిది రోజుల నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక వాతావరణ సందడి**



**తలమడుగు సెప్టెంబర్ 21 సూర్య మెజర్ న్యూస్:**
పల్లెలంతా పండగ వాతావరణం తలపిస్తోంది. మూడు తల్లుల రాక కోసం భక్తులు నీరాజనం పట్టడానికి వెయ్యి కళ్ళతో చూడ్డానికి సిద్ధమయ్యారు. ఇతర రాష్ట్రాల్లో రెండు దేవతల రాకకే సంబరాలు చేస్తుంటే తెలంగాణ ప్రజలు ముగ్గురు దేవతల రాక కోసం నూతన వస్త్రాలు పండగలకు కావలసిన వస్తువులను కొనుక్కొని పండగకు అన్ని సంసిద్ధంగా చేసుకొని గ్రామాలన్నీ వీధి వీధినా రంగురంగుల కాంతులతో 10 రోజుల ముందర నుంచే పండగ వాతావరణం పల్లెల్లో నెలకొల్పారు. రంగురంగుల బట్టలతో రకరకాల డిజైన్లతో ఆలయాలను తలపించేలా అమ్మవార్ల మండపాలను కనువిందుపరిచేలా తయారు చేశారు.

మిగితా2లో

## జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ

### ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

**నిర్మల్,సెప్టెంబర్21,సూర్య మేజర్ న్యూస్ :**



జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక సన్నాహాలు ప్రారంభించింది. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 21 నుంచి 30 వరకు జరిగే ఉత్సవాలకు అన్ని శాఖల ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా ప్రజలు ఉత్సవాలను సుఖశాంతుల మధ్య జరుపుకునేలా తాగునీరు,విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య శిబిరాలు, రవాణా సౌకర్యాలు కల్పించనున్నారు.సద్దుల బతుకమ్మ నాడు (సెప్టెంబర్ 30) నిమజ్జన ఘాట్ల వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు జారీ చేశారు.బాసర నవరాత్రి ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు భారీగా రానున్న నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల విజయవంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం మాదిరిగానే బతుకమ్మ నిమజ్జనం కూడా సజావుగా జరగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జిల్లా యంత్రాంగం ప్రజల భాగస్వామ్యంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొంది. బైంసా మున్సిపాలిటీకి సంబంధించిన పాత సమస్యలపై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని ఖండిస్తూ, ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా ఉత్సవాలను ఆనందంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేసింది.

## ప్రాణాలకు లెక్కచేయకుండా విద్యుత్తు లైను సరిచేసిన విద్యుత్ శాఖ



**లోకేశ్వరం,సూర్య మేజర్ న్యూస్ :** లోకేశ్వరం మండలంలో పిడుగులతో పడడంతో బైంసా నుండి లోకేశ్వరం వరకు 33/11 కేవీ ఫీడర్ పై పిడుగులు పడి లోకేశ్వరం భగీరథ చెరువులో 8 లైన్ ఇన్సులేటర్స్ ఫెయిల్యూర్ అవడం జరిగింది. విద్యుత్ సిబ్బంది ఏఈ లోకేశ్వరం శివకుమార్ ఆధ్వర్యంలో లోకేశ్వరంలోని భగీరథ చెరువులో ప్రాణాలను లెక్కచేయకుండా ఈదుకుంటూ వెళ్లి సమస్యను పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎల్ఎం.లక్ష్మణ్,ఏ.ఎల్ ఎం.రవీందర్,గంగాధర్, బి.శ్రీకాంత్,సతీష్,సురేష్, గజానన్ రెడ్డి,ఎస్.శ్రీకాంత్ పాల్గొన్నారు.

# నేడు ముగ్గురు అమ్మవార్ల రాక పల్లెల్లో పండగ

**- దుర్గాదేవి శారదాదేవి బతుకమ్మ వేడుకలకు సిద్ధమైన భక్తులు - తొమ్మిది రోజుల నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక వాతావరణ సందడి**


మొదటి పేజీ తరువాయి...

### ముగ్గురు అమ్మవార్ల రాక

దుర్గాదేవి, శారదా దేవి, గౌరీదేవి (బతుకమ్మ), ముగ్గురమ్మవర్ల రాకతో తొమ్మిది రోజులు నవరాత్రి వేడుకలను ఎంతో నిష్టతో భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు ఉంటూ పాదరక్షలు విడిచి మెడలో అమ్మవారి సమక్షంలో ధరించిన కండువాని వేసుకొని మరికొంతమంది అమ్మవారి దీక్షను ధరించి ప్రజలంతా వారికి తోచిన విధంగా ఆ తల్లులను కొలుస్తూ ఉంటారు. దేశమంతా దుర్గమ్మ ను తొమ్మిది రోజులపాటు శైలి పుత్రి, బ్రహ్మచారిని, చంద్రగంట, కుష్మాండా, స్కందమాత, కాత్యాయని, కాళరాత్రి, మహాగౌరి, సిద్ధిధాత్రి ఈ పేర్లతో కొలుస్తూ వారి మొక్కలను మొక్కుకుంటారు.

### బతుకమ్మ పండగకు సొంత గ్రామానికి మహిళలు

తెలంగాణలో దుర్గమ్మని కొలుస్తూ తెలంగాణ రాష్ట్ర పండగ అవతరించిన బతుకమ్మ సంబరాలను విదేశాల వరకు చాటిన రాష్ట్ర మహిళలందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో అంబరాన్ని అంటే విధంగా సంబరాలను చేస్తూ తొమ్మిది రోజులపాటు బతుకమ్మను రోజురోజు తీరక్క బతుకమ్మగా ఎంగిలిపూల బతుకమ్మ, అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ, నానబియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయ బతుకమ్మ, వెన్న ముద్ద బతుకమ్మ, సద్దుల బతుకమ్మ పేర్లతో ఎంతో వైభవంగా జరుపుకుంటారు. కొన్ని కొన్ని గ్రామాలలో సీసీ రోడ్డు ఉంటే చుట్టుపక్కల నుంచి నల్ల మట్టి తీసుకొస్తారు కొన్నిచోట్ల ఇంటి దగ్గరనే తవ్వుతారు దాని చుట్టూ రకరకాల డిజైన్లతో గద్దెలను చేసి వాటిపై పువ్వులతో రెడీ చేసిన బతుకమ్మలను పెట్టి మహిళలు పూజిస్తూ చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ చప్పట్లు వేస్తారు. తెలంగాణ ఆడపడుచులు ఈ పండగలకు ఎక్కడున్నా సొంత గ్రామానికి చేరుకొని స్వయంగా పండగలో భాగస్వాములై ఎంతో ఆనందంతో సంతోషంగా భక్తిశ్రద్ధలతో



అమ్మవార్లను పూజిస్తూ పండగ వాతావరణం

నెలకొల్పుతారు. దేవతల రాక కోసం చూస్తున్న ప్రజలంతా నేడు ఆ దేవతల కళ్ళ ముందు మొక్కలు మొక్కుకోవడానికి భక్తిశ్రద్ధలతో నిష్టతో ఎదురుచూస్తున్నారు.

### మూడు రోజులు ధూమ్ ధామ్ సంబరాలు.

చివరి మూడు రోజులు మహిళలు సంతోషంగా ఎంతో ఆనందంతో డీజే చప్పుల నడుమ దాండియా సాంగ్స్ తో భక్తి పాటలతో సాంస్కృతిక నృత్యాలు కోలలు చప్పట్లు వేస్తూ వారి సంతోషాలకు అద్దే ఉండదు మొదటిరోజు దుర్గమ్మ నిమర్జనానికి వెళ్తే.. రెండవ రోజు దసరా, సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపగా.. మూడవరోజు శారదా మాత నిమర్జనం తో ముగిస్తారు.. మహిళలు మూడు రోజులు ధూమ్ ధామ్ సంబరాల్లో తేలాడుతుంటారు. సంతోషంతో నిష్టతో భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులపాటు పూజించిన ముగ్గురు అమ్మవార్లు ప్రజలందరి కోరికలను నెరవేరుస్తాయని స్థానికులు గట్టిగా నమ్ముతారు.

## సిరికొండ నుండి ఇంద్రవెల్లి వరకు పాదయాత్ర

### - అనుమతి కోసం పోలీస్ స్టేషన్లో వినతిపత్రం

**సిరికొండ సెప్టెంబర్ 21 సూర్య మేజర్ న్యూస్**

ఆదివాసి హక్కుల పరిరక్షణ కోసం సిరికొండ మండలం నుంచి ఇంద్రవెల్లి మార్కెట్ యార్డ్ వరకు ఈనెల 24న బుధవారం పాదయాత్ర



నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సిరికొండ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐకి వినతిపత్రం సమర్పించి అనుమతి కోరారు. పాదయాత్రలో ఆదివాసి 9 తెగల ప్రజలు, స్థానిక ఆదివాసి సంఘాలు, యువత, విద్యార్థులు, ఉద్యోగస్తులు పాల్గొని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే డిమాండ్ ను విజయవంతం చేయడానికి సిద్ధమయ్యారు. ఈ కార్యక్రమంలో గోండ్వాణ పంచాయితీ రాయి సెంటర్ రిమ్మ సార్ మేడి తోడసు అమృత్ రావ్, ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కుమ్ర యదోరావ్, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కోడప నాగేష్, కన్నాపూర్ మాజీ సర్పంచ్ కుమ్ర రఘురాం, రిమ్మ మాజీ సర్పంచ్ పెందూర్ అనిల్ కుమార్, ఆదివాసి విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు పెందూర్ మహేందర్, మాజీ ఎంపిటిసి మేస్రం దేవురావ్, సిడం నాగోరావ్, మేస్రం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టులో కుటుంబ సభ్యులతో సరదాగా గడిపిన ఎమ్మెల్యే

**కడెం, సెప్టెంబర్ 21,సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం కడెం ప్రాజెక్ట్ లో విహరించారు. ప్రాజెక్ట్ వద్ద గల బోటులో ప్రయాణం చేస్తూ కుటుంబ సభ్యులతో సరదాగా గడిపారు. అనంతరం మాట్లాడుతూ ప్రాజెక్ట్లో విహరిస్తుంటే పాపికొండల వలె ప్రాజెక్ట్ అందాలు ఉన్నాయన్నారు. ఆయకట్టు, వరద గేట్లు , నీటి మట్టం తదితర వివరాలు ప్రాజెక్ట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే వెంట ఆత్మకమిటి డైరెక్టర్ జైల్ సింగ్, తదితరులు ఉన్నారు.



## కొండ లక్ష్మణ్ బాపూజీ కి ఘన నివాళులు

**వాంకిడి సెప్టెంబర్ 21,సూర్య మేజర్ న్యూస్**

ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు మరవలేనివని పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు ఒడ్డపల్లి సతీష్ అన్నారు. ఆదివారం పద్మశాలి సంఘ భవనంలో బాపూజీ 13 వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సామాజిక, రాజకీయ వేత్తగా, ఉద్యమకారుడిగా ఎనలేని సేవలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో



పద్మశాలి సంఘం నాయకులు నాగుల మొండయ్య, రామకృష్ణ, ఎంగలి రాకెష్ కుమార్ జంజిరాల భూమయ్య. చిప్ప సాయి, వేముల రాకేష్, మచ్చ పవన్, పసుపునూరి పవన్. తదితరులు పాల్గొన్నారు.

## ఓడపల్లి రాజేందర్ జ్ఞాపకార్థం బ్యాడ్మింటన్ టోర్నమెంట్

**మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 21,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా కేంద్రం లోని కాలేజీ రోడ్ లో గల పాత సరస్వతి శిశు మందిర్ లో పట్టనానికి చెందిన డాక్యుమెంట్ రైటర్ ఓడపల్లి శ్రీనాథ్ తన



తండ్రి ఓడపల్లి రాజేందర్ జ్ఞాపకార్థం బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ శనివారం ప్రారంబమై ఆదివారం ముగిసింది. ఈ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వాహకులు శ్రీనాథ్ మాట్లాడుతూ క్రీడలు ప్రతి ఒకరు తమ జీవితం లో ముఖ్యం అన్నారు.క్రీడలు మానసిక,శారీరక దృఢత్వం కు తొడు పాడుతుందన్నారు.బ్యాడ్మింటన్ టోర్నమెంట్ క్రీడాకారుడు పెట్టం మల్లేష్ అధ్యక్షత వహించారు. పెట్టం మల్లేష్ మాట్లాడుతూ నేటి సమాజం లో బ్రతికున్న తల్లితండ్రుల ను పాటించుకునే పరిస్థితి లేవు,కానీ శ్రీనాథ్ మరణించిన తండ్రి జ్ఞాపకార్థం ఆటల పోటీలు నిర్వహించాలని సంకల్పించి ఈ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా మంచి విషయం అన్నారు.ప్రతి మనిషి క్రీడలు తమ జీవితం లో భాగం చేసుకోవాలి అన్నారు. చిన్న వయసులో అనారోగ్య సమస్య లు కు గురివుతున్నారు అన్నారు.క్రీడల తో ఆరోగ్య సంరక్షణ వస్తుందన్నారు.ఈ టోర్నమెంట్ లో కత్తెర్ల తిరుపతి-సతీష్ జోడి విజేతలు గా నిలువగా,రావుల నగేష్-తాళ్లపల్లి మహీందర్ రన్నర్ గా నిలిచారు.ఉత్తమ ఆటగాడు మైలగాని శ్రీనివాస్,ఏమర్జింగ్ ప్లేయర్ గా వెంకటేష్ లు నిలిచారు.ఈ టోర్నమెంట్ లో సీనియర్ ప్లేయర్లు కోచ్ శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి,వెంకటేష్,సాగర్,రాజు గౌడ్,గాలయ్య,శేఖర్,తదితరులు పాలుగోన్నారు.

#### కిక్ బాక్సింగ్లో బంగారు పతకాలు సాధించిన

## కేజీబీవీ విద్యార్థినిలు

**చింతలమానేపల్లి, సెప్టెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్**


మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం నలుగురు విద్యార్థులు కిక్ బాక్సింగ్ లో గోల్డ్ మెడల్స్ సాధించారు.నేషనల్ కిక్ బాక్సింగ్ సెలక్షన్ లో భాగంగా వరంగల్ లో నిర్వహించిన ఖేలో ఇండియా అస్మిత కిక్ బాక్సింగ్ లీగ్ పోటీలలో చింతలమానేపల్లి కేజీబీవిలో చదువుతున్న విద్యార్థులు బంగారు పతకాలు సాధించి నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైనారు. బంగారు పతకాలు సాధించిన పదవతరగతి విద్యార్థులు పోర్సెట్టి స్నేహిత, ఎల్కతూరి శ్రీజా, కడతల స్రవంతి, ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నా చౌదరి కల్యాణి లను కేజీబీవి స్పెషల్ ఆఫీసర్ శ్రీజ నందిని, పీటి మేడం పార్వతి, ఉపాధ్యయులు అభినందించారు. మా పాఠశాల నుంచి నలుగురు నేషనల్ పోటీలకు ఎంపిక కావడం సంతోషకరమైన విషయం అని, రాబోయే రోజుల్లో ఇంకా మరెన్నో పతకాలు సాధించి ఉన్నత స్థాయి వరకు ఎదగాలని కోరారు.



## అమృత్ టు స్కీంతో అస్తవ్యస్తం

**ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 21 సూర్య మేజర్ న్యూస్**

అమృత్ టు స్కీంతో రోడ్లు అస్తవ్యస్తమవుతున్నాయని ప్రజలు అంటున్నారు. గతంలో బిఆర్ఎస్ హయాంలో జరిగిన మిషన్ భగీరథ పనులతో రోడ్లు అస్తవ్యస్తంగా తయారైన విషయం అందరికి తెలిసిందే. ఇప్పుడు మళ్లీ అమృత్ టు స్కీం పేరు మీద రోడ్లను ధ్వంసం చేస్తుండడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. రాజకీయ నాయకుల, బడా కాంట్రాక్టర్ల జేబులు నింపడానికే అమృత టు స్కీం తీసుకువచ్చినారని ప్రజలంటున్నారు. ఖానాపూర్ పట్టణంలో ఇంటింటికి బోర్ ఉందని, గతంలో సరఫరా చేసిన మిషన్ భగీరథ నీరును ఎవరు వినియోగించలేదని, ఇప్పుడు కూడా ఈ నీటిని ఎవరు వినియోగించుకోరని ప్రజలంటున్నారు. ప్రజలకు నీటి అవసరం లేని చోట అమృత్ టు స్కీం పేరుమీద పైప్ లైన్లు వేయడం ఏమిటని అగ్రం వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ పేరుతో ఆనాడు రోడ్లు ధ్వంసం అయితే, అమృత్ టు స్క్రీన్ పేరు మీద ఈనాడు రోడ్లు ధ్వంసం అవుతున్నాయని అంటున్నారు. అవసరం లేని చోట పైపులైన్ వేస్తూ కోట్ల రూపాయల ప్రజాధనం వృధా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు పనికిమాలిన పనులను విరమించుకోకపోతే రానున్న ఎలక్షన్లలో ఓట్లతో బుద్ధి చెబుతామని అంటున్నారు.



#### తుమ్మిడిహేట్టి బస్సు పునఃప్రారంభం చేసినందుకు

## ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపిన ప్రజలు

**కౌటాల 21 సెప్టెంబర్ సూర్య మేజర్ న్యూస్**

గత కొన్ని రోజులుగా ఆసిఫాబాద్ - తుమ్మిడిహేట్టి బస్సు రాక ప్రజలు, విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురైన విషయం తెలుసుకున్న సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ఆర్టీసీ డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు పునఃప్రారంభం చేయాలని కోరడం జరిగింది. స్పందించిన డిపో మేనేజర్ తుమ్మిడిహెట్టి బస్సును పునఃప్రారంభం చేశారు. ఈ బస్సు కౌటాల, విజయనగరం, గుడ్లబోరి, వైగాం, గుండాయిపేట్ గ్రామాల మీదుగా తుమ్మిడిహెట్టి గ్రామానికి చేరుకుంటుంది కావున సమీప గ్రామ ప్రజలు, విద్యార్థులు గమనించగలరు. ఎమ్మెల్యే చొరవతో తుమ్మిడిహెట్టి బస్సును ప్రారంభించినందుకు బస్సుకు స్వాగతం పలికి కొబ్బరి కాయ కొట్టి ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షులు కుంచాల విజయ్, కుంచాల సత్తయ్య, తిరుపతి గౌడ్, జనార్ధన్, మధుకర్, సంపత్, మహేష్, రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు జన్మదిన వేడుకలు

**- పేదలకు అన్నదాన కార్యక్రమం**
**- ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పునరుజ్జీవం పోసిన నాయకుడు పీఎస్ఆర్**
**- టీపీసీసీ సభ్యులు నూకల రమేష్**

**మందమర్రి, సెప్టెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు 65 వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పీఎస్ఆర్ కార్యకర్తలు అభిమానులు మందమర్రి పట్టణంలో ఘనంగా



నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని పాత బస్టాండ్ జయశంకర్ చౌరస్తా ఆవరణలో టీపీసీసీ సభ్యులు నూకల రమేష్ ఆధ్వర్యంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు పుట్టిన రోజును పురస్కరించుకొని కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పేదలకు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు నూకల రమేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిది ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల, ప్రజల ఆపద్బాంధవుడు, కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అని అన్నారు. ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండి, నిరుపేదలకు, కార్యకర్తలకు మరెంతో సేవ చేయాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఇంద్రవెల్లి సభను లక్షమందితో నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి జిల్లాలో పునరుజ్జీవం పోసిన మహా నాయకుడు ప్రేమ్ సాగర్ రావు అని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతంచేసి మూడు నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడంలో జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు కృషి మరువలేనిదన్నాని గుర్తు చేశారు. భగవంతుని ఆశీస్సులు, ప్రజల అండదండలతో మంచిర్యాల నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మీడియా ఆండ్ కమ్యూనికేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎండి ముజాహిద్, చెన్నూరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి నయీం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధం జనార్దన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేవల్లి శ్రీకాంత్, జాడీ రాజేందర్, అరకల సతీష్, నరేందర్, ఎస్ఎం కో ఆర్డినేటర్ రంజిత్, నవీన్, అనిరుధ్, పత్తి సురేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## కాగజ్నగర్లో ఘనంగా
# కొండా లక్ష్మణ్ బాపూజీ 13 వ వర్ధంతి

**కాగజ్ నగర్, సెప్టెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ యొక్క 13 వ వర్ధంతి ని పద్మశాలి భవన కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కాగజ్ నగర్ పట్టణంలోని ఎల్లాగౌడ్ తోటలో గల పద్మశాలి కమ్యూనిటి హాల్ లో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా



నివాళులర్పించారు.అనంతరం పలువురు పద్మశాలి కుల బాంధవులు మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను కొనియాడారు. కాగజ్ నగర్ పట్టణంలో ఆయన విగ్రహ ప్రతిష్ఠాపణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆయన చిన్నతనం నుండే ఉద్యమాలలో పాల్గొంటూ తన ఆస్తులను, పదవులను పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కొరకు అంకితం చేశారన్నారు. 81 సంవత్సరాల పాటు ఎనలేని పోరాటాలు చేసి తుది శ్వాస విడిచే వరకు తెలంగాణ సాధనే లక్ష్యంగా పోరాడారు అన్నారు . నిజాం పాలనకు వ్యతిరేకంగా, ఇటీవలి ప్రత్యేక తెలంగాణ ఉద్యమం దాకా రాష్ట్ర రాజకీయాలలో బాపూజీ చెరగని ముద్రవేశారన్నారు. ఎంపీగా ఉపసభాపతిగా మంత్రిగా సహకార ఉద్యమ పితామహుడిగా బడుగు బలహీన వర్గాల నేతగా తెలంగాణ ఉద్యమ కారుడిగా ఎనలేని సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి భవన కమిటీ సభ్యులు సింధం చంద్రయ్య,గుల్లపల్లి ఆనంద్, రాపెల్లి సదానందం, గుల్లపల్లి నాగేశ్వరరావు, గడదాసు మల్లయ్య, దోమల సురవర్ధన్, అవదూత శ్రీనివాస్, నూతి సుదర్శన్, వడ్నాల వెంకన్న, దుబ్బ శంకర్, సుంక లింగ మూర్తి, గడదాసు శంకరయ్య,అల్లే గురువయ్య,భోగ వెంకటేష్,మాచర్ల శ్రీనివాస్, దండే భీమయ్య, దాసరి నారాయణ, పొన్న శంకర్, పొన్న రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఇబ్బంది లేకుండా బతుకమ్మ ఏర్పాట్లు

**- బతుకమ్మ ఘాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ రాయలింగు**

**మందమర్రి, సెప్టెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్**

సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పట్టణంలో వేర్వేరు ప్రదేశాలలో ఏర్పాటు చేసిన బతుకమ్మ, నిమజ్జన ఘాట్లను, చెరువుల సుందరీకరణ, లైటింగ్ నిర్వహణ, పారిశుధ్య పనులను పురపాలక సంఘం కమిషనర్ తుంగపిండి రాజలింగు ప్రత్యక్షంగా పరిశీలించారు. పట్టణంలో




మహిళలు బతుకమ్మలను ఆడుకోవడానికి వీలుగా ఉండేందుకు పట్టణంలోని బతుకమ్మ ఘట్ల వద్ద ఆదివారం పారిశుధ్య కార్మికుల చేత శుభ్రం చేయించారు. పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ ప్రజల అస్తిత్వానికి సాంసృతిక జీవనానికి ప్రతిక బతుకమ్మ పండుగ అని, పండుగను సురక్షితంగా, శుభ్రంగా జరుపుకోవడంలో మున్సిపాలిటీ పూర్తి బాధ్యత తీసుకుంటుందన్నారు. ప్రజల సహకారంతో పండుగ విజయవంతంగా పూర్తవుతుందని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం గోపికృష్ణ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలకు నీట మునిగిన పంటలు - రైతుల ఆవేదన

**లోకేశ్వరం,సెప్టెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండల కేంద్రంతో పాటు పిప్రి,రాజూరాతో పాటు పలు గ్రామాలలో శని,ఆదివారం కురిసిన భారీ వర్షాలకు వరి, సోయా,మొక్కజొన్న పంటలు నీట మునిగి తీవ్ర నష్టం వాటిల్లింది.రోజుల తరబడి కురుస్తున్న వర్షాల వల్ల పొలాలన్నీ చెరువులను తలపిస్తున్నాయి.కళ్ల ముందే చేతికొచ్చిన



పంటలు నీట మునగడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ఈ భారీ వర్షాల వల్ల పంటలు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెట్టుబడి కోసం చేసిన అప్పులతో సతమతమవుతున్నామని, ఇప్పుడు పంట నష్టంతో ఎలా గట్టెక్కాలో తెలియడం లేదని పలువురు రైతులు వాపోయారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విషయంలోనూ ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి, నీట మునిగిన పంటలను పరిశీలించి, నష్టపోయిన తమకు తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం అంచనాలను రూపొందించాలని వారు కోరారు. ప్రభుత్వం తమకు అండగా నిలబడితేనే నష్టాల నుంచి బయటపడగలమని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడు అంబారావ్ ను సన్మానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ సెప్టెంబర్ 21సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కుంటాల బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంబారావు అదిలాబాద్ జిల్లా ఉత్త ఉపాధ్యాయులు గా ఎన్నికైనందున ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో ఉపాధ్యాయుడు అంబారావును శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ ఉపాధ్యాయులు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.



# పూల సంబురం... ఉట్టి పడనున్న తెలంగాణ సంప్రదాయం ఎంగిలి పూల బతుకమ్మతో పండుగ ప్రారంభం అతివల అస్తిత్వానికి అద్దం బతుకమ్మ

**దస్తురాబాద్, సెప్టెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**

సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబురాలు ఆదివారం నుండి ప్రారంభం అయినవి. మొదటిరోజు ఎంగిలి పూల బతుకమ్మతో మొదలు కానున్న ఈ బతుకమ్మ పండుగ 9వ రోజు సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పూజించడం ఈ పండుగ ప్రత్యేకత. తొమ్మిది రోజుల పాటు ఆడపడుచులు ఈ వేడుకలను ఎంతో భక్తి శ్రద్ధలతో కన్నుల పండుగగా జరుపుకొంటారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది సెప్టెంబర్ 21 నుండి 29 వరకు ఈ బతుకమ్మ వేడుకలను ఆడపడుచులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు.



# అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో బతుకమ్మ సంబరాలు

**మంచిర్యాల టౌన్,సెప్టెంబర్ 21,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల పట్టణం లోని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఆదివారం ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైరు. వి.నరేందర్ రెడ్డి ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి నవ దుర్గామాత చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన కలిగించాలని,కళల



పరిరక్షణకు ప్రత్యేక కార్యక్రమాలకు ప్రోత్సాహాన్ని అందిస్తూ, సమాజంలో ముందంజలో ఉండాలని కోరారు.ప్రతి సంవత్సరములాగే అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఈ సంవత్సరం కూడా సంస్కృతి సంప్రదాయాలను పాటిస్తూ, బతుకమ్మ ఉత్సవాలను విద్యార్థుల జోష్ తో నిర్వహించుకోవడం ఒక గొప్ప అనుభూతినిస్తున్నదని అన్నారు.ఆ అమ్మవారి యొక్క ఆశీస్సులు సమాజంలో ప్రతి ఒక్కరి మీద ఉండాలని ఉద్దేశంతో వేడుకను చాలా గొప్పగా నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.వేడుకుల సందర్భంగా ప్రాంగణాన్ని వివిధ రకాల వస్తువులతో చక్కగా అలంకరించి పండుగ శోభను రెట్టింపు చేశారు.విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నృత్యాలు,కోలాట కార్యక్రమాలు అలరింపచేశాయి.ప్రధానంగా వేడుకల సందర్భంగా కళాశాల విద్యార్థులలో చేసిన కోలాటం ఉత్సవం ఆకర్షణగా నిలిచినది. వేడుకలలో భాగంగా శమీ పూజ మహోత్సవం,రావణుని వధ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**నిర్మల్, సెప్టెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని సిద్దులకుంట ఉన్నత పాఠశాల లో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం బతుకమ్మ పాటలపై ఆడుతూ, పాడుతూ గంతులు వేసి ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరీష్ రెడ్డి, ఉపాధ్యాయులు కడారి దశరథ్,చంద్రశేఖర్ రావు,టి.నరేందర్,బి.నరేందర్,భూమారెడ్డి,ముర్తూజాఖాన్, విశ్వనాథ్,సుకన్య విద్యార్థులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి లో మంచిర్యాల ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**

అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రమైన బెల్లంపల్లి పట్టణంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు 65వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ మైనార్టీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ మహమ్మద్ గౌస్



ఆధ్వర్యంలో పట్టణంలోని కాంటా చౌరస్థాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి, పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ గౌస్,ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఎర్ర ఆదర్శవర్ధన్ రాజు,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తొంగల మల్లేష్, మాజీ ఎంపీటీసీ గూట్ల వెంకట లక్ష్మీ, హైకోర్టు అడ్వకేట్ మహమ్మద్ ఇమ్రాన్ లు మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేసిన ఘనత ప్రేమ్ సాగర్ రావు దేనని అన్నారు. జిల్లా అభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తున్న ప్రేమ్ సాగర్ రావుకు రాష్ట్ర మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంపుల శంకర్, పెద్ది శ్రీనివాస్, కొండపల్లి నర్సింగ్, అచ్చెశివ, మీర్జా యాకూబ్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక తెలంగాణాఆధ్వర్యంలో క్యాడర్ శిక్షణ తరగతులు

**నిర్మల్,సెప్టెంబర్21,సూర్య మేజర్ న్యూస్:**

జన విజ్ఞాన వేదిక తెలంగాణాఆధ్వర్యంలో క్యాడర్ శిక్షణ తరగతులను స్థానిక తెలంగాణా బాలికల రెసిడెన్షియల్ పాఠశాల సోఫినగర్‌లో ఆదివారం జరిగాయి.ఈ సందర్బంగా ప్రొ. రామచంద్రయ్య మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక కార్యకర్తలు సైన్స్, సూడో సైన్స్ మధ్య భేదాలు తెలుసుకోవాలని, సైన్స్ & టెక్నాలజీ అందించిన ఫలితాలు సామాన్య ప్రజల వరకు చేరేలా చేయాలని పిలుపునిచ్చారు. జీవ పరిణామ క్రమమే మానవ రూపంకు కారణమని, మానవుల కృషి, శ్రమఫలితమే సైన్స్ అని, సైన్స్ సమాజం యొక్క సమిష్టి సొత్తు అని ఆయన తెలియజేశారు. కొందరు స్వార్థపరులు ప్రజలలో మూఢనమ్మకాలను పెంపొందించి పబ్బం గడుపుకుంటున్నారని, ప్రజల మధ్య విద్వేషాలకు కారణం అవుతున్నారని, వారి బారిన అమాయకులు పడకుండా ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని తెలియజేశారు.ఇంకా ప్రజా సైన్స్ ఉద్యమం, తాత్వికత మరియు అనుభవాలు అనే అంశంపై రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడారు.అలాగే జేవీవీ నిర్మాణ పటిష్టతకై జిల్లా నాయకులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా వివరించారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నిర్మల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంకం గంగాధర్, శేక్ రఫీక్, గౌరవ అధ్యక్షులుఆకుల సుదర్శన్, కొండా రాములు మరియు సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

**రెబ్బెన ,సెప్టెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్ :**

స్వాతంత్ర్య సమరయోధుడు, స్వరాష్ట్రం కోసం సర్వస్వం త్యాగం చేసిన తెలంగాణ బాపూజీ స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా గోలేటి పద్మశాలి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమానికి తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ముందుండి నడిపించిన మహనీయులు అని బాపూజీ త్యాగాలను స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో గోలేటి పద్మశాలి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు గుండేటి వీరస్వామి, ప్రధాన కార్యదర్శి మాంతు సమ్మయ్య, కోశాధికారి మారిన చందర్ మండల పద్మశాలి ఉపాధ్యక్షులు అంకం కైలాసం, వడ్డేపల్లి శ్రీపతి, భోగ రవీందర్,చిప్ప శ్రీనివాస్, సాయికిరణ్ పలువురు పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి వేడుకలు

**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్.**

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం పద్మశాలి భవనంలో ఆదివారం నాడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతిని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి పద్మశాలి కుల బాంధవులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది. ముందుగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి ఆ మహనీయుని సేవలను గుర్తు చేసుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల ఆంజనేయులు, పట్టణ అధ్యక్ష ,కార్యదర్శులు అనుమాండ్ల శ్రీకాంత్, అల్లే శ్రీకాంత్ గౌరవ అధ్యక్షులు కోమటిపల్లి లింగయ్య , ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు ఇరుకుల్ల మంగ, పట్టణ మహిళా అధ్యక్ష, కార్యదర్శులు జంజీరాల పుష్పలత, చెన్నూరి సునీత,కోశాధికారి అనుమాండ్ల క్రాంతి, ప్రచార కార్యదర్శి గుజ్జ రేవతి, వనమాల లావణ్య, సంఘ నాయకులు గాజర్ల శైలేందర్, చిప్ప సురేష్,జంజీరాల శ్రీనివాస్,తేలి వార్ మోహన్,వనమాల ధర్మయ్య, భోగ మధుకర్, పొన్న తిరుపతి,గుజ్జ మోహన్, జంజీరాల లక్ష్మీనారాయణ, పొన్న రమేష్, అనుమాండ్ల రవీందర్, కోడూరి తిరుపతి,వనమాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## శిశుకు ఆర్థిక సహాయం

**సిరికొండ, సెప్టెంబర్ 21 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలంలోని భీంపూర్ గ్రామంలో పసిబాబుకు ఆర్థిక సహాయం అందజేశారు. కీర్తిశేషులు తొడసాం ఏత్మాబాయి ప్రసవ సమయంలో మృతిచెందగా, ఆ శిశువు భవిష్యత్తు కోసం అభిమన్యు గ్రూప్ సహకారంతో ఆర్థిక సాయం అందించారు. మొత్తం రూ.82,550ను శిశువు కుటుంబ



సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోండ్వానా పంచాయతీ రాజ్ సెంటర్ సార్మేడి తొడసాం అమృతరావు, గితేదార్ కేస్లాపూర్, వివిధ గ్రామ పటేల్స్, ప్రజా ఉద్యమ సంఘం నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు. కులమతాలకు అతీతంగా మానవత్వ దృక్పథంతో ముందుకు వచ్చి సహాయం చేయడం విశేషం. ఇలాంటి సందర్భాల్లో పెద్ద మనసుతో సమాజం ముందుకు రావాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెస్రం శేఖర్ బాబు, రీమ్మ సార్మేడి అమృత్ రావ్,కోట్నాక్ బారీక్ రావ్, మెస్రం లింగు, దుర్వా జంగు, మెస్రం దేవ్ రావ్, కన్నాపూర్ మాజీ సర్పంచ్ రఘురాం, రీమ్మ మాజీ సర్పంచ్ పెందుర్ అనిల్ కుమార్,తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొడప నగేష్, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కుమరం యాదవ్ రావ్, పోయాం బారిక్ రావ్, విద్యార్థి సంఘం అధ్యక్షుడు పెందుర్ మహేంద్ర, సిడం శంకర్ పటేల్, మెస్రం కేశవ్, అర్జున్, వివిధ గ్రామాల పటేల్లు దేవరిలు మహజన్లు సార్మేడిలు విద్యార్థి సంఘం యువకులు అభిమానం గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## మహా బతుకమ్మ వేడుకలు జయప్రదం చేయాలి

### నవీన చారి జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**నస్పూర్, సెప్టెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**

ఈనెల 23 న శ్రీరాంపూర్ లోని, ప్రగతి స్టేడియంలో జరిగే మహా బతుకమ్మ వేడుకలను, జయప్రదం చేయాలని, జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన చారి అన్నారు. ఆదివారం నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో, జాగృతి, హెచ్ ఎం ఎస్, ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ప్రతీక బతుకమ్మ పండుగ అని, తెలంగాణ అస్తిత్వం, బతుకమ్మ లోనే ఉంది అని అన్నారు. మన బతుకమ్మను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దింది తెలంగాణ జాగృతి జాతీయ అధ్యక్షురాలు, హెచ్ఎంఎస్ గౌరవాధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అని అన్నారు. ఈనెల 23న మంగళవారం శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో, సాయంత్రం 5 గంటలకు జరిగే మహా బతుకమ్మ వేడుక లో, అందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి కార్యదర్శి సంపత్ గౌడ్, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు వెంకట్, కట్కూరి రత్నాకర్ రెడ్డి సింగరేణి జాగృతి, కందుల ప్రశాంత్, అయితే ప్రశాంత్, రాజశేఖర్ మహేష్ గౌడ్, రాకేష్, జాగృతి, హెచ్ ఎం ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## అందాల రైల్వే స్టేషన్‌లో ఆగని రైళ్లు ఎన్నో

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**

దక్షిణ మధ్య రైల్వే శాఖలో అందాల రైల్వే స్టేషన్‌గా పలు బహుమతులు గెల్చుకున్న బెల్లంపల్లి రైల్వే స్టేషన్ నేడు పేరు గొప్ప ఊరు దిబ్బగా మారింది. బ్రిటీష్ పరిపాలన కాలంలో ఏర్పాటు చేసిన ఈ రైల్వే స్టేషన్ దేశం లోనే నాడు ప్రధాన రైల్వే స్టేషన్‌గా గొప్ప పేరు గాంచింది.చుక్ బుక్ చుక్ బుక్ రైలు కూడా



నాటి ఉమ్మడి రాష్ట్రంలో బెల్లంపల్లి నుంచే ప్రారంభమైంది. ఇక్కడ పూర్వ కాలంలోనే గూడ్స్ గాడ్ సెక్షన్ కంబైన్డ్ రన్నింగ్ రూమ్ కూడా ప్రారంభించారు. వంద సంవత్సరాలకు పైగా సుదీర్ఘ చరిత్ర గల బెల్లంపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉంది. ఇంత పెద్ద చరిత్ర గల రైల్వే స్టేషన్ లో అనేక సూపర్ పాస్ట్, ఎక్స్ ప్రెస్ రైళ్లకు హోల్టింగ్ లేకపోవడంతో బెల్లంపల్లి ప్రాంత ప్రజలు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రైల్వే శాఖకు ప్రతిరోజు టికెట్లు రూపేనా లక్షల రూపాయలు ఆదాయం వస్తుంది. అప్పటికి పరోక్షంగా కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంది. వరంగల్ జిల్లాలోని కాజీపేట రైల్వే స్టేషన్ తర్వాత అత్యంత ప్రాముఖ్యత గల రైల్వే స్టేషన్ బెల్లంపల్లి గా పేర్కొంటున్నారు. చూడగానే రాష్ట్రీయ రహదారిని అనుకోని ప్రధాన రహదారి పైన గల ఈ బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ఉంది. ఈ రైల్వే స్టేషన్ లో నవజీవన్, కేరళ, ఒక పూరి, జీటి, కేరళ, నవజీవన్, ఏపీ, నాగ్ పూర్ సికింద్రాబాద్ ఎక్స్ ప్రెస్ వంటి రైళ్లు హాలింగ్ లేక బెల్లంపల్లి ప్రాంత రైల్వే ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బెల్లంపల్లి లో సూపర్ పాస్ట ఎక్స్ ప్రెస్ రైళ్లు హాలింగ్ ఇచ్చేలా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వివేక్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ లు కృషి చేయాలని ప్రజలు ప్రయాణీకులు కొరుతున్నారు.

## ఘనంగా ప్రజా సేవకుని జన్మదిన వేడుకలు

**లక్షెట్టిపేట, సూర్య మేజర్ న్యూస్ :** మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు 66 వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్థానిక ఐబీ విశ్రాంత భవన్ లో పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేస్తూ సేవలందిస్తున్నారని కొనియాడారు. అన్ని వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ తోనే సాధ్యమని, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చేస్తున్నటువంటి అభివృద్ధి, సంక్షేమమే ఇందుకు నిదర్శనమన్నారు. విద్య, వైద్యానికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతనిస్తుందని వివరించారు. ఎమ్మెల్యే ఆరోగ్యంగా ఉండాలని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చల్లా నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఆరీఫ్, మండలాధ్యక్షులు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు, నాయకులు రవీందర్ రావు, మాజీ కౌన్సిలర్ రాందేని వెంకటేష్, కంది మోహన్, గుత్తికొండ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

